# అక్టోబర్, 2016 - ఆయిల్ పామ్ సాగు పై సూచనలు

---

- ఆయిల్ పాంలో అంతర పంటలు వేసినపుడు మొక్క దగ్గరగా దున్నరాదు, ఆకులను కోయరాదు, దగ్గరచేర్చి కట్టరాదు. ఇవి పాటించనిచో రాబోయే పంట దిగుబడులు తగ్గుతాయి.

- ఆయిల్ పాంలో అంతర పంటలు పండించేటపుడు చెట్టు చుట్టూ మొదలు దగ్గర దున్నరాదు. చెట్టు మొదలు నుండి 2 లేదా 3 మీటర్ల స్థలాన్ని వదిలి మిగతా భూమిలో అంతర పంటలు వేసుకోవాలి.

- క్రొత్తగా నాటిన ఆయిల్ పాం మొక్కలకు మొదటి దఫా ఎరువులు మొక్క నాటిన 3 నెలల తరువాత వెయ్యాలి. రెండవ దఫా ఎరువులతో పాటు 50 నుండి 100 కిలోల పేడ ఎరువు లేదా 100 కిలోల పచ్చిరొట్ట ఎరువు మరియు 5 కిలోల వేప పిండి వెయ్యాలి.

- ఆయిల్ పామ్ మొక్క వేర్లు చాలా తక్కువ లోతులో ఉంటాయి. కావున మొక్క దగ్గరలో దున్నినప్పుడు వేర్లు తెగితే మొక్కకు నీరు మరియు పోషక పదార్థాలు సరిగా అందవు.దీనివలన ఆకులు మరియు పువ్వుల ఉత్పత్తి తగ్గి, దిగుబడి తగ్గుతుంది.కావున ఆయిల్ పామ్ తోటలో వరుసల మధ్య దున్నరాదు.